

చలో రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, యూత్ అధ్యక్షులు దొడ్డి రంగస్వామి ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. అనంతరం నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిరసన లో పాల్గొన్నారు. - కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

ఆటో కార్మికులకు అండగా బీఆర్ఎస్ : మాధవరం

హైదర్‌నగర్, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): ఆటో కార్మికుల పట్ల సర్కార్ తీసుకున్న నిర్ణయాల వల్ల ఆటో డ్రైవర్ల ఉపాధికి గండిపడుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ కూకట్‌పల్లిలో ఆటో కార్మికులను కలిసి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఆటోకార్మికులకు మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆటోలో అసెంబ్లీకి వెళ్లారు. కార్యక్రమంలో శ్రీమాత ఆటో స్టాండ్ డ్రైవర్లు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైబర్ టీం

విద్యార్థులకు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ టీం ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. ఓటీపీలు, లింక్స్ పార్సిల్, ఎస్ఎంఎస్, క్రెడిట్ కార్డ్ బ్లాక్, బ్యాంక్ అకౌంట్ బ్లాక్, లక్కీ డ్రా అంటూ వచ్చే సందేశాలకు, ఫోన్లకు స్పందించవద్దన్నారు. అనంతరం మెట్రోమాల్‌లో ఉద్యోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ కొత్తపల్లి ముత్తు పాల్గొన్నారు.



బాలానగర్ డివిజన్‌కు చెందిన బేబీ జె.భార్గవి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందగా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. దీంతో ఆమెకు రూ.1.50 లక్షలు మంజూరవడంతో చెక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ అందజేశారు. - హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)



ఎక్సైజ్ ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న నవయువక అసోసియేషన్ సభ్యులు

వైన్‌షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోండి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : మూసాపేట్ జనతా నగర్‌లో శ్రీకృష్ణ వైన్‌షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బుధవారం నవ యువక యూత్ అసోసియేషన్ సభ్యులు బాలానగర్ ఎక్సైజ్ ఎస్సై రఘుకు ఫిర్యాదు చేశారు. నివాసాల మధ్యలో పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, గతంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే అనధికారికంగా జనావాసాల మధ్య కొనసాగుతున్న పర్మిట్ రూమ్స్‌ను తొలగించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవయువక అసోసియేషన్ అధ్యక్షులు తూము నర్సింగరావు, తూము శ్రీనివాసరావు, యు.వేణు, జి.రాందాస్ ఉన్నారు.



రోడ్డు డివైడర్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

హైదర్‌నగర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కమాన్ నుంచి రూ.కోటి అంచనా వ్యయంతో చేపడుతున్నరోడ్డు డివైడర్ పనులను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ముత్తుయాదవ్‌తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరితగతిన డివైడర్ పనులు పూర్తిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, నాయకులు సైదేశ్వర్, శర్మ, మల్లయ్య, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 1లోని ఉద్భవ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కోన రాజశేఖర్, కొల్లి శిరీష, అఖిల, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆ గేటు.. తెరవండి సారూ..!

- జేఎన్‌టీయూ నుంచి మెట్రోకు దగ్గరున్న గేటు మూసేయడంతో తిప్పలు
- రాకపోకలు సాగించే వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులకు 5 కి.మీ నడక



ఇన్‌చార్జ్ వీసీ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న విద్యార్థులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉండే ఆ గేటును తెరిస్తే తప్పేంటని జేఎన్‌టీయూ విద్యార్థులు, ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సాంకేతిక విశ్వవిద్యాలయానికి ఈశాన్యం, ఆగ్నేయం, వాయువ్యం దిక్కుల్లో మూడు గేట్లు ఉండగా, కేవలం రెండుగేట్లను మాత్రమే తెరిచి ఉంచుతున్నారు. ఈశాన్యంలో ప్రధాన గేటు నుంచి కార్లు, బస్సులు, ఇతర వాహనాలను అనుమతిస్తుండగా, ఆగ్నేయం గేటు నుంచి హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, క్వార్టర్స్‌లో ఉంటున్న ఉద్యోగులకు మాత్రమే వెసులుబాటు కల్పిస్తున్నారు. అయితే.. ప్రతిరోజూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తూ యూనివర్సిటీకి వచ్చే 300 మంది ఉద్యోగులు, డేస్కాలర్స్‌గా ఉంటూ క్యాంపస్ కాలేజీలో చదువుకునే సుమారు 1,500 మంది విద్యార్థులు మెట్రో రైల్‌లోనే రాకపోకలు సాగిస్తున్నారు.

పేరుకే జేఎన్‌టీయూ కాలేజీ మెట్రో

జేఎన్‌టీయూ కాలేజీ పేరుతో మెట్రో స్టేషన్ ఉన్నప్పటికీ.. అది వర్సిటీ ప్రధానగేటుకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆపై విద్యార్థులు క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ కు వెళ్లాలంటే మరో కిలోమీటరు నడక తప్పడం లేదు. ఇంటి నుంచి మెట్రోలో వచ్చినా, స్టేషన్ నుంచి కాలేజీకి వెళ్లి రావడానికి ప్రతిరోజూ 5 కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. దీంతో సమయం అంతా వృథా కావడంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నామని, వాహన కాలుష్యం కారణంగా కొందరు విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని విద్యార్థి సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. వాయవ్యంలో ఉండే గేటును తెరిస్తే కేవలం అర కిలోమీటరు దూరంలో మెట్రోస్టేషన్ నుంచి రాకపోకలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, ఈ విషయాన్ని ఎంతోకాలంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇటీవల ఇన్‌చార్జ్ వీసీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బాలకిష్టారెడ్డిని కలిసి పలువురు విద్యార్థులు వినతిపత్రం అందించారు. విద్యార్థుల వినతిపై సానుకూలంగా స్పందించిన ఇన్‌చార్జ్ వీసీ.. చీఫ్ ఇంజనీర్‌ను పిలిపించి గేటు తెరిచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏవైనా ప్రభుత్వ విభాగాల నుంచి అనుమతులు అవసరమయ్యే పక్షంలో వెంటనే ఆయా విభాగాధిపతులకు లేఖలు రాయాలని సూచించారు.

రివాల్వింగ్ గేటును ఏర్పాటు చేస్తే సరి

మెట్రోస్టేషన్ నుంచి కాలినడకన వచ్చే విద్యార్థులు, ఉద్యోగులకు అనుకూలంగా వాయువ్యంలో ప్రస్తుతం మూసి ఉన్న గేటు స్థానంలో రివాల్వింగ్ గేటును ఏర్పాటు చేస్తే చాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఇన్‌చార్జ్ వీసీని కోరారు. అలాగే ఈశాన్యంలోని ప్రధాన గేటు బయట ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉండడంతో విద్యార్థులు రోడ్డు దాటేందుకు అవస్థలు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. కొన్నిసార్లు వేగంగా వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈశాన్యం గేటుకు సమీపంలో రోడ్డు దాటేందుకు వీలుగా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వీసీకి విన్నవించారు. ఇన్‌చార్జ్ వీసీని కలిసినవారిలో అరవింద్ కుమార్, రోహిత్‌రెడ్డి, దుర్గాప్రసాద్, ధనుంజయ్, హేమంత్, ఆనంద్, రిత్విక్, గౌతమ్, దిలీప్ తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు: సింధూ



జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

భెల్‌కాలనీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎంఐజీ కాలనీలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. జలమండలి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కాలనీలో సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. పలు ప్రాంతాల్లో దశాబ్దాల క్రితం వేసిన డ్రైనేజీ పైప్‌లైన్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని జలమండలి అధికారులకు సూచించారు. అన్ని మ్యాన్‌హోళ్లను శుభ్రపరిచి, అవసరమున్న చోట్ల నూతన చాంబర్లు, పైప్‌లైన్ల నిర్మాణాల కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించని ప్రాంతాల్లో రీ టెండరింగ్ చేయాలన్నారు. అనంతరం భెల్ హెచ్ఐజీ మాధవనగర్ ప్రధాన రహదారి నుంచి బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ వరకు నూతన రోడ్ల నిర్మాణ కోసం ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్‌రెడ్డి, జలమండలి ఏఈ సుబ్రహ్మణ్యం, ఇంజనీరింగ్ విభాగం ఏఈ రమేష్, ఎంఐజీకాలనీ సొసైటీ కార్యదర్శి సుబ్బారావు, డైరెక్టర్లు నారాయణగౌడ్, నీలకంఠం, వార్డు సభ్యుడు తిలావత్, నాయకులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.15, వంకాయ రూ.31, బెండకాయ రూ.45, పచ్చిమిర్చి రూ.28, బజ్జీ మిర్చి రూ.28, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.58, క్యాబేజీ రూ.19, బీన్స్ రూ.48, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.50, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.40, క్యాప్సికం రూ.60, ఆలుగడ్డ రూ.28, కీర రూ.35, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.22, కంద రూ.60, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.49, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఎన్టీఆర్ ఘాట్‌పై కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



పాతూరి వెంకట్రావు

హైదర్‌నగర్, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి మంగళవారం అసెంబ్లీ ఆవరణలో జరిగిన చిట్‌చాట్‌లో కొన్ని న్యూస్‌చానల్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొత్త అసెంబ్లీ కట్టాలి, అది సెక్రటేరియట్ పక్కన ఉన్న ఎన్టీఆర్ ఘాట్‌లో కట్టాలని చెప్పినట్లుగా కథనాలు వెలువడ్డాయని రాష్ట్ర టీడీపీ మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి పాతూరి వెంకట్రావు అన్నారు. తాను ఎన్టీఆర్ అభిమానిగా రాజగోపాల్‌రెడ్డిని అడుగుతున్నా ఎన్టీఆర్ ఘాట్ తీసేసి కొత్త అసెంబ్లీ ఎందుకు కట్టాలి, ఎన్టీఆర్ తెలంగాణ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నారన్నారు. ఆనాడు మీలాంటి దొరల అహంకారంతో ఉన్న పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దుచేసి అట్టడుగు వర్గాలకి రాజకీయ చైతన్యం తీసుకొచ్చింది ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. ఎన్టీఆర్ అంటే ఓ వ్యక్తి కాదు శక్తి అన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రాజగోపాల్‌రెడ్డికి లేదన్నారు. ఈ వ్యాఖ్యలను వెంటనే ఆయన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అధ్యాపకుడు మురళీకృష్ణకు పీహెచ్‌డీ ప్రదానం



ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టాను అందుకుంటున్న ప్రొఫెసర్ మురళీకృష్ణ

భెల్‌కాలనీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేసిన పి.మురళీకృష్ణ గౌరవ పీహెచ్‌డీ పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు విశాఖపట్నం.. ఆంధ్ర యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ పట్టాను అందచేశారు. ఆంధ్ర యూనివర్సిటీలో అర్థశాస్త్ర విభా గం అధిపతి ప్రొఫెసర్ ఎస్.పుల్లారావు పర్యవేక్షణ రైతు బజార్ల వ్యవస్థ, ప్రభావం..ప్రాముఖ్యత అంశంపై పరిశోధన చేసి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పై సమగ్ర గ్రంధాన్ని సమర్పించినందుకు ఆంధ్ర యూనివర్సిటీ గౌరవ పీహెచ్‌డీ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజీలో అధ్యాపకులు మురళీకృష్ణను సన్మానించి అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపల్ నిఖిత్ అంజుం మాట్లాడుతూ, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలను సమానంగా నిర్వహిస్తూ మరోపక్క పరిశోధనలు చేయడం కష్టంతో కూడినదన్నారు.అధ్యాపక బృందం వరలక్ష్మీ, జానయ్య, బిక్షపతి, సురేఖ జ్యోతి, మురళీకృష్ణకు అభినందనలు తెలిపారు.



అనిరుధ్‌ను అభినందిస్తున్న కోచ్‌లు

తెలంగాణ పోలో జట్టులో అనిరుథ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు ఎల్.అనిరుథ్ ఎంపికయ్యాడు. అనిరుథ్‌కు రాష్ట్ర జట్టులో చోటు లభించడం పట్ల హైదరాబాద్ జిల్లా స్విమ్మింగ్ సంఘం కార్యదర్శి గిరిధర్ రావు, స్ట్రోక్స్ స్విమ్ స్కూల్ యజమాని చెరుకూరి భరత్, ప్రధాన కోచ్ సయ్యద్ ముఖ్తార్ అహ్మద్, కోచ్ కోడి శ్రీధర్, అనిరుథ్‌ను అభినందించారు. ఈనెల 27వ తేదీ నుంచి 29 వరకు విజయవాడలో జరగనున్న సౌత్ జోన్ పోటీల్లో అనిరుథ్ తెలంగాణకు ప్రాతినిధ్యం వహించనున్నాడు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు




చెక్కులు అందుకున్న విద్యార్థులతో కంపెనీ ప్రతినిధులు

గచ్చిబౌలి, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని డీఎల్ఎఫ్ బిల్డింగ్‌లోని సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఖుష్బూ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు.

కండ్లకోయ, మేడ్చల్‌లోని సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుంచి 19 స్టూడెంట్స్, దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాలేజ్‌కు చెందిన 14మంది బీటెక్ మొదటి సంవత్సరం చదువుతూ ఫీజులు కట్టడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు రూ.30.30లక్షలను అందజేశారు. సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ మూమునూరు, వైస్‌ప్రెసిడెంట్ పుచ్చ వెంకటేశ్వరశర్మ విద్యార్థులకు చెక్కులను అందజేశారు.

ఏసుక్రీస్తు జీవితం ప్రేమను పెంచుతోంది

- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

రాంగోపాల్ పేట్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు జీవితం ఇతరుల కోసం ప్రేమను పంచడంలో ఎంతో ప్రేరేపిస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. యునైటెడ్ క్రిస్టమస్ సెలబ్రేషన్స్ కమిటీ (యూసీసీ), తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ సంయుక్త ఆధ్వర్యంలో 16వ గ్రేటర్ హైదరాబాద్ క్రిస్మస్ ఉత్సవాలను బుధవారం సికింద్రాబాద్ పీజీ కళాశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఏసుక్రీస్తు నాడు అందించిన సందేశం అందరిని ఏకం చేస్తుందన్నారు. తాను వచ్చిన త్రిపుర రాష్ట్రంలో కులం, మతం లేకుండా అందరూ క్రిస్మస్‌ను జరుపుకోవడం అక్కడ చూశానని అన్నారు. కార్డినల్ పూల ఆంథోనీ మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని రక్షించడానికి ఏసు క్రీస్తు మానవుడి రూపంలో ఈ లోకానికి వచ్చాడని అన్నారు. శాంతికి ప్రతి రూపం ఏసు క్రీస్తు అని, ప్రపంచం మొత్తం శాంతి నెలకొనాలని ఆయన అన్నారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ప్రధాన కార్యదర్శి పాస్టర్ టీ భాస్కర్ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం అనేది శాంతికి ప్రతీక అని అన్నారు. కార్యక్రమంలో యూసీసీ కమిటీ చైర్‌పర్సన్ రైటైర్డ్ ఐఏఎస్ అధికారిణి జీడీ అరుణ, ప్రధానకార్యదర్శి స్టీవా గెలెలీ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్, సీఎస్ఐ డిప్యూటీ మాడరేటర్ రూబెన్‌మార్క్, బిషప్ ఎంఏ డేనియల్, పాస్టర్ పురుషోత్తం తదితర ప్రముఖులతో పాటు అన్ని సంఘాలకు చెందిన బిషప్‌లు, పాస్టర్‌లు పాల్గొన్నారు. తెలుగు, ఇంగ్లిష్ టాబెర్నాకిల్స్ క్వయర్ మధురమైన పాటలను ఆలపించారు. బైబిల్ క్విజ్‌లతో పాటు క్రీస్తు జననంకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సట్టా నిర్వహిస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా సట్టా నిర్వహిస్తున్న నిర్వాహకులతో పాటు పంటర్లను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్, షాహినాత్ గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ధూల్‌పేట జుమ్మేరాత్‌బజార్ ప్రాంతానికి చెందిన విశాల్ సింగ్(26) విగ్రహాల తయారీతో పాటు, విక్కీ పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. అదనపు సంపాదన కోసం పాన్‌షాప్‌లో ఉన్న గదిలో సట్టా బెట్టింగ్‌లు తీసుకుంటున్నాడు.

ఇతడికి తాడ్‌బన్‌కు చెందిన నరేష్ కుమార్ చౌహాన్(24), ధూల్‌పేటకు చెందిన అంకిత్ సింగ్ (22), అక్షయ్ సింగ్(26)లు పంటర్ల నుంచి బెట్టింగ్‌లు తీసుకుంటూ సహకరించేవారు. వీరి దందా గురించి పక్కా సమాచారమందుకున్న సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్, షాహినాత్ గంజ్ పోలీసులు కలిసి నలుగురు నిర్వాహకులతో పాటు మరో 20 మంది పంటర్లను అరెస్ట్ చేశారు. వీరి నుంచి మట్కాలాటరీ చార్ట్, లాటరీ చిట్టు, సట్టా చిట్టు, రూ.30,760 స్వాధీనం చేసుకున్నారు.



నిర్వాహకులతోపాటు పంటర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు





కేపీహెచ్‌బీలోని నెక్సస్ మాల్‌లో బుధవారం జంగిల్ టేల్స్‌ను ప్రారంభించారు. గర్జించే సింహాలు, జిరాఫీలు, ఇంటరాక్టివ్ వైల్డ్ యానిమల్స్, వివిధ రకాల జంతువులతో అడవిని తలపిస్తోంది. ఈ ప్రదర్శన 2025 ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. - కేపీహెచ్‌బీ కాలనీ (ఆంధ్రజ్యోతి)





పేరుకుపోయిన చెత్తను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా

● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్, రాంకీ పెరల్ మధ్యలో ఉన్న నాలా వద్ద చెత్త పేరుకుపోయి దోమల సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ బుధవారం సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి చెత్తను వెంటనే తీసేయాలని సూచించారు. ప్రజలు సైతం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారైన తనిఖీచేసుకుని ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి నిల్వలను తొలగించాలన్నారు. చెత్తను రోడ్లవెంబడి, కాల్వల్లో వేయకుండా జీహెచ్‌ఎంసీ ఆటో కార్మికులకు ఇవ్వాలని కోరారు ఈ. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు డివైడర్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

హైదర్‌నగర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కమాన్ నుంచి రూ.కోటి అంచనా వ్యయంతో చేపడుతున్నరోడ్డు డివైడర్ పనులను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ముత్తుయాదవ్‌తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరితగతిన డివైడర్ పనులు పూర్తిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, నాయకులు సైదేశ్వర్, శర్మ, మల్లయ్య, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ పోలో జట్టులో అనిరుధ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు ఎల్.అనిరుధ్ ఎంపికయ్యాడు. అనిరుధ్‌కు రాష్ట్ర జట్టులో చోటు లభించడం పట్ల హైదరాబాద్ జిల్లా స్విమ్మింగ్ సంఘం కార్యదర్శి గిరిధర్ రావు, స్ట్రోక్స్ స్విమ్ స్కూల్ యజమాని చెరుకూరి భరత్, ప్రధాన కోచ్ సయ్యద్ ముఖ్తార్ అహ్మద్, కోచ్ కోడి శ్రీధర్, అనిరుధ్‌ను అభినందించారు. ఈనెల 27వ తేదీ నుంచి 29 వరకు విజయవాడలో జరగనున్న సౌత్ జోన్ పోటీల్లో అనిరుధ్ తెలంగాణకు ప్రాతినిధ్యం వహించనున్నాడు.



అనిరుధ్‌ను అభినందిస్తున్న కోచ్‌లు



వివేకానందనగర్ వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన నర్సింహారావుకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.33,000 చెక్కును అందజేస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

- హైదర్‌నగర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి)



మాజీ కౌన్సిలర్ కురుమయ్య దేవేందర్‌రావు వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్‌లోని ఆయన విగ్రహానికి మాజీ కార్పొరేటర్ రంగారావు, వడ్డేపల్లి రాజేశ్వర రావు, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు.

-హైదర్‌నగర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి)



సట్టా నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

సట్టా నిర్వహిస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుడా సట్టా నిర్వహిస్తున్న నిర్వాహకులతో పాటు పంటర్లను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ షాహినాత్ గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ధూల్‌పేట జుమ్మేరాత్‌బజార్ ప్రాంతానికి చెందిన విశాల్ సింగ్(26) విగ్రహాల తయారీతో పాటు, విక్కీ పాన్ షాప్ నిర్వహిస్తున్నాడు. అదనపు సంపాదన కోసం పాన్‌షాప్‌లో ఉన్న గదిలో సట్టా బెట్టింగ్‌లు తీసుకుంటున్నాడు. ఇతడికి తాడ్‌బన్‌కు చెందిన నరేష్ కుమార్ చౌహాన్(24), ధూల్‌పేటకు చెందిన అంకిత్ సింగ్ (22), అక్షయ్ సింగ్(26)లు పంటర్ల నుంచి బెట్టింగ్‌లు తీసుకుంటూ సహకరించేవారు. వీరి దందా గురించి పక్కా సమాచారమందుకున్న సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ షాహినాత్ గంజ్ పోలీసులు కలిసి నలుగురు నిర్వాహకులతో పాటు మరో 20 మంది పంటర్లను అరెస్ట్ చేశారు. వీరి నుంచి మట్కా లాటరీ చార్ట్, లాటరీ చిట్లు, సట్టా చిట్లు, రూ.30,760 స్వాధీనం చేసుకున్నారు.

మూతపడి మూడేళ్లు!

వైద్య సౌకర్యాలు లేక ఉద్యోగులు, విశ్రాంతి కార్మికుల ఇక్కట్లు

బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీ సెక్టార్ ఆసుపత్రిని తిరిగి ప్రారంభించాలని డిమాండ్

భెల్‌కాలనీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ పరిశ్రమ అభివృద్ధి కోసం నాలుగు దశాబ్దాల పాటు శ్రమించి పదవీవిరమణ పొందిన విశ్రాంతి కార్మికుల సేవలను యాజమాన్యం విస్మరించింది. నవరత్న నుండి మహారత్నగా ఎదిగిన పరిశ్రమ ఎదుగుదలలో అడుగడుగునా భాగస్వామ్యులైన మాజీ కార్మికులకు కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైంది. భెల్ ఎంఐజి ఫేస్-1, విద్యుత్‌నగర్, పరిసర గ్రామాలకు చెందిన కార్మికులు, విశ్రాంతి ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన సెక్టార్ ఆసుపత్రి మూతపడి మూడేళ్లు గడుస్తున్నా తిరిగి తెరవకపోవడంపై విశ్రాంతి కార్మికులు, కాలనీవాసులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమకు పునాదులైన కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడంపై నిరసన వ్యక్తం చేస్తూ సెక్టార్ ఆసుపత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. భెల్ పరిశ్రమకు నలుదిక్కులా ఉన్న కాలనీలల్లో నివసిస్తున్న కార్మికుల కోసం యాజమాన్యం మూడు దశాబ్దాల క్రితం భెల్ చెక్‌పోస్ట్, ఎల్ఐజీ, ఎంఐజీ కాలనీ సమీపాన సెక్టార్ ఆసుపత్రులను నిర్మించింది. అప్పటి నుంటి డిస్పెన్సరీ ఆసుపత్రుల్లో కార్మికులు వైద్యం చేయించుకుంటున్నారు. కార్మికుల వద్ద నుంచి మంచి స్పందన లభించినప్పటికీ ఎల్ఐజీ సెక్టార్ ఆసుపత్రిని మూసివేసి కొద్ది రోజుల అనంతరం ఓ ప్రయివేటు సంస్థకు ధారదత్తం చేసింది. కొద్ది నెలల అనంతరం రోగుల తాకిడి తగ్గిందంటూ భెల్ చెక్‌పోస్ట్ వద్ద గల డిస్పెన్సరీని మూసివేశారు. ఎంఐజీకాలనీకి వెళ్లే సెక్టార్ ఆసుపత్రికి రోగులు వస్తున్నా.. సిబ్బంది కొరతంటూ యాజమాన్యం దానిని కూడా మూసివేసింది. అయితే కార్మిక సంఘాల ఎన్నికల సమయంలో ఆయా నాయకులు ఎన్నికల్లో గెలుపుకోసం సెక్టార్ ఆసుపత్రిని తిరిగి తెరిపిస్తామని వాగ్దానాలు చేయడం.. నామ మాత్రంగా కొద్ది నెలలు తెరిచి మళ్లీ మూసివేస్తుండడం యాజమాన్యానికి పరిపాటిగా మారింది. దీంతో ఎంఐజీ కాలనీ, విద్యుత్ నగర్, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్, కొల్లూర్, కొత్తూర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కార్మికులు, విశ్రాంతి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతీ చిన్న సమస్యకు టౌన్‌షిప్‌లోగల ప్రధాన ఆసుపత్రికి రావల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మూతపడ్డ భెల్ సెక్టార్ ఆసుపత్రి

విశ్రాంతి కార్మికులను విస్మరిస్తున్న యాజమాన్యం



బీహెచ్‌ఈఎల్ అభివృద్ధి కోసం దశాబ్దాలు కష్టపడిన విశ్రాంతి కార్మికులను యాజమాన్యం విస్మరించింది. శివారు ప్రాంతాల్లో స్థిరపడిన కార్మికులు, విశ్రాంతి ఉద్యోగులు ప్రతీ చిన్న ఆరోగ్య సమస్యకు ప్రధాన ఆసుపత్రికి వెళ్ళాల్సివస్తోంది. కార్మికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సెక్టార్ ఆసుపత్రి అందుబాటులో ఉండే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. కార్మిక సంఘాలు విభేదాలు వీడి సమస్యలపై పోరాటం చేయాలి.

-జాషువా, విశ్రాంతి కార్మిక సంఘం నాయకుడు

ఎంఐజీ సెక్టార్ ఆసుపత్రిని తిరిగి ప్రారంభించాలి



ఎంఐజీకాలనీ, విద్యుత్‌నగర్‌లతో పాటు శివారు ప్రాంత వాసులకు ఉపయోగపడుతున్న సెక్టార్ ఆసుపత్రిని మూసివేయడం బాధాకరం. కార్మిక సంఘ ఎన్నికల ముందు తెరవడం, కొద్ది రోజులు తరువాత మళ్లీ మూసివేయడం యాజమాన్యానికి పరిపాటిగామారింది. దీర్ఘకాలిక చికిత్సలు తీసుకుంటున్న విశ్రాంతి కార్మికులు ప్రధాన ఆసుపత్రికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.

- గోర్తి శ్రీనివాస్, ఎంఐజీకాలనీ

తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

భెల్‌కాలనీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎంఐజీ కాలనీలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. జలమండలి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కాలనీలో సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. పలు ప్రాంతాల్లో దశాబ్దాల క్రితం వేసిన డ్రైనేజీ పైప్‌లైన్‌లు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని జలమండలి అధికారులకు సూచించారు. అన్ని మ్యాన్‌హోళ్లను శుభ్రపరిచి, అవసరమున్న చోట్ల నూతన చాంబర్లు, పైప్‌లైన్‌ల నిర్మాణాల కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించని ప్రాంతాల్లో రీ టెండరింగ్ చేయాలన్నారు. అనంతరం భెల్ హెచ్ఐజీ మాధవనగర్ ప్రధాన రహదారి నుంచి బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్ వరకు నూతన రోడ్ల నిర్మాణ కోసం ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్‌రెడ్డి, జలమండలి ఏఈ సుబ్రహ్మణ్యం, ఇంజనీరింగ్ విభాగం ఏఈ రమేష్, ఎంఐజీకాలనీ సొసైటీ కార్యదర్శి సుబ్బారావు, డైరెక్టర్లు నారాయణ గౌడ్, నీలకంఠం, వార్డు సభ్యుడు తిలావత్, నాయకులు పాల్గొన్నారు.



జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

అధ్యాపకుడు మురళీకృష్ణకు పీహెచ్‌డీ ప్రదానం

భెల్‌కాలనీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేసిన పి.మురళీకృష్ణ గౌరవ పీహెచ్‌డీ పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు విశాఖపట్నం.. ఆంధ్ర యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ పట్టాను అందచేశారు. ఆంధ్ర యూనివర్సిటీలో అర్థశాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.పుల్లారావు పర్యవేక్షణ రైతు బజార్ల వ్యవస్థ, ప్రభావం.. ప్రాముఖ్యత అంశంపై పరిశోధన చేసి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పై సమగ్ర గ్రంధాన్ని సమర్పించినందుకు ఆంధ్ర యూనివర్సిటీ గౌరవ పీహెచ్‌డీ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజీలో అధ్యాపకులు మురళీకృషను సన్మానించి అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపల్ నిఖిత్ అంజూం మాట్లాడుతూ, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలను సమానంగా నిర్వహిస్తూ మరోపక్క పరిశోధనలు చేయడం చాలా కష్టంతో కూడినదన్నారు.అధ్యాపక బృందం వరలక్ష్మీ, జానయ్య, బిక్షపతి, సురేఖ జ్యోతి, తదితరులు మురళీకృష్ణకు అభినందనలు తెలిపారు.



ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టాను అందుకుంటున్న ప్రొఫెసర్ మురళీకృష్ణ

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

గచ్చిబౌలి, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని డీఎల్ఎఫ్ బిల్డింగ్‌లోని సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కండ్లకోయ, మేడ్చల్‌లోని సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుంచి 19 స్టూడెంట్స్, దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాలేజ్‌కు చెందిన 14మంది బీటెక్ మొదటి సంవత్సరం చదువుతూ ఫీజులు కట్టడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు రూ.30.30లక్షలను అందజేశారు. సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ మూమునూరు, వైస్‌ప్రెసిడెంట్ పుష్ప వెంకటేశ్వరశర్మ విద్యార్థులకు చెక్కులను అందజేశారు.



చెక్కులు అందుకున్న విద్యార్థులతో కంపెనీ ప్రతినిధులు

హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● యూనియన్ నేతల డిమాండ్

● సివిల్ సప్లైస్ భవన్‌ను ముట్టడించిన కార్మికులు

పంజాగుట్ట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ హమాలీ యూనియన్లతో జరిగిన హమాలీ రేట్ల పెంపు అంగీకార ఒప్పందాన్ని అమలుచేయాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని సివిల్ సప్లైస్ హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని వివిధ గోడౌన్‌లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు బుధవారం సోమాజిగూడలోని సివిల్ సప్లైస్ భవన్‌ను ముట్టడించారు. వారు కార్యాలయం లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మునీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ.. హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కూలీ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు.

తమ పోరాటాల ఫలితంగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జనవరి నెల నుంచి రేట్లు పెంచాలని, కార్మిక సంక్షేమ పథకాలను అమలుచేయాలన్నారు. ఈ నెల 31వ తేదీ లోపు జీవో విడుదల చేసి బకాయిలను చెల్లించకుంటే జనవరి 1వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామంటూ యూనియన్ నాయకులు అధికారులకు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై.ఓమయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

వారి పోరాటానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే కూనంనేని

కవాడిగూడ, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న సుమారు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులను వారివారి విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్‌మెన్, సబ్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేటర్‌లుగా కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజెన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్‌లో భాగంగా ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యుత్ కార్మికుల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారి సమస్యలను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే అసెంబ్లీ సమావేశాల తరువాత సీఎం రేవంత్‌కు లేఖ రాసి, ఆయనను కలిసి విన్నవించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. జేఏసీ చైర్మన్ కె ఈశ్వర్‌రావు, కన్వీనర్ ఎంఏ వజీర్‌లు మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇచ్చిన తరువాతనే జూనియర్ లైన్‌మెన్, సబ్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో విద్యుత్ సౌధను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జేఏసీ కో చైర్మన్ చింత ఎల్లయ్య, బి శంకర్, కో కన్వీనర్లు జి నాగరాజు, అరవింద్‌కుమార్, ప్రసాద్, సదానందం, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్స్ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



చలో రాజ్‌భవన్‌కు తరలిన నాయకులు, కార్యకర్తలతో విద్యకల్పన ఏకాంత్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్

చలో రాజ్‌భవన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పిలుపుతో చలో రాజ్‌భవన్ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్‌గౌడ్, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో తరలివెళ్లారు. ఈ సందర్భంగా విద్యకల్పన ఏకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. రూ.20 వేల కోట్ల ఆర్థిక నేరానికి పాల్పడిన అదానీపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం నోటీసులు ఇవ్వలేదన్నారు. దీనిని బట్టి మోదీ ప్రభుత్వం అదానీని కాపాడుతున్నట్లు తెలుస్తుందన్నారు.

శేరిలింగంపల్లి నుంచి భారీ ర్యాలీ

మియాపూర్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన చలో రాజ్‌భవన్‌కు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్ల నుంచి పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నడుమ రాజ్‌భవన్‌కు తరలివెళ్లి ధర్నాలో పాల్గొన్నారు. ర్యాలీ ప్రారంభిస్తూ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ, అమెరికాలో గౌతమ్ అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో తీవ్ర నష్టం కలుగజేశాయన్నారు.



చలో రాజ్‌భవన్‌లో పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు



చందానగర్ కాంగ్రెస్ నాయకులు

'బీహెచ్‌ఈఎల్'ను సందర్శించిన సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్

భెల్‌కాలనీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్ బుధవారం బీహెచ్‌ఈఎల్ రామచంద్రాపురం యూనిట్‌ను సందర్శించారు. ముందుగా కాలనీలోని బీఆర్ అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పరిపాలనా భవనానికి వెళ్లగా హెచ్‌పీఈపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబీ రాజా, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, వివిధ విభాగల ఉన్నతాధికారులు, కార్మిక సంఘాలు, అసోసియేషన్ల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీఐఎస్ఎఫ్ కమాండెంట్ మంజీత్‌కుమార్ నేతృత్వంలో జవాన్ల నుంచి గౌరవవందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా పరిశ్రమ అభివృద్ధి కార్మిక సంక్షేమం, అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, కాంట్రాక్టు కార్మికుల శ్రేయస్సు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు తదితరాల గురించి కమిషన్ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు యాజమన్యం కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న సహకారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల ప్రతినిధులు జాతీయ కమిషన్ చైర్మన్ వెంకటేశన్‌ను ఘనంగా సత్కరించారు.



కమిషన్ చైర్మన్ వెంకటేశన్‌ను కలిసి భెల్ ఈడీ కెబీ రాజా, ఉన్నతాధికారులు

అడుగడుగునా అడ్డంకులు.. వెళ్లేదెలా?

- తక్కువ ఎత్తులో కమాన్ల ఏర్పాటు
- ఆటోట్రాలీలు వెళ్లలేని పరిస్థితి

షాపూర్‌నగర్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఏఎల్ కాలనీలోని ప్రతి గల్లీలో ఇళ్ల యజమానులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రధాన రోడ్లు, గల్లీల్లో కమాన్లను ఏర్పాటుచేయడంతో వాహనదారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు



కమాన్ నుంచి ట్రాలీ వెళ్ళేందుకు అవస్థలు

పడుతున్నారు. దూరప్రాంతం నుంచి వచ్చే వాహనాలు ఈ కమాన్ల వల్ల ముందుకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. దీంతో చుట్టూ తిరిగి రావాల్సివస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు కాలనీల్లోకి రాకుండా ఇలాంటి ఏర్పాట్లు చేస్తే ఉపయోగం ఉంటుంది. కానీ తక్కువ ఎత్తులో కమాన్లను ఏర్పాటుచేయడంతో కనీసం ఆటోట్రాలీలు దాటి వెళ్ళే పరిస్థితి లేకుండా ఉంది. స్కూల్ బస్‌లు, మినీ ట్రాలీలు, డీసీఎంలు ఈ రోడ్లలో వెళ్ళలేక అసలు కాలనీని దాటి మరోమార్గంలో రావల్సివస్తోంది. కాలనీలో ఏర్పాటుచేసిన అన్ని కమాన్లు కేవలం ఐదు ఫీట్‌ల ఎత్తు మాత్రమే ఉండటంతో కార్లు, చిన్న వాహనాలు మాత్రమే వెళ్ళేందుకు అవకాశం ఉంటోంది. వీటి వల్ల కనీసం చెత్తను తరలించే ఆటోలు కూడా వెళ్ళలేని దుస్థితి ఏర్పడుతోంది. ఇలా ఏర్పాటుచేసిన కమాన్లకు భారీ వాహనాలు వచ్చినప్పుడు వాటిని పైకెత్తితే, వాహనాలు వెళ్ళేలా వెసులుబాటు ఉంటే బాగుంటుంది. కనీసం ఆ సౌకర్యం కూడా లేకుండా శాశ్వతంగా ఏర్పాటు చేస్తున్నారు. కమాన్‌లు ఏర్పాటుచేసే ముందు సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకోకుండా ఇష్టారాజ్యంగా కమాన్లు ఏర్పాటుచేయడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

అక్రమ నిర్మాణం - ఆపై కమాన్ ఏర్పాటు

ఓ ఇంటి యజమాని 200 గజాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఐదంతస్తుల భవనాన్ని నిర్మించాడు. ఇది చాలదన్నట్లు ఇంటి నిర్మాణం పూర్తికాగానే రోడ్డును బ్లాక్ చేస్తూ కమాన్ ఏర్పాటుచేశాడు. అయితే ఈ రోడ్డులో ఉన్న ఖాళీ ప్లాట్లలో నిర్మాణాలు ఎలా జరుగుతాయని, వాహనాలు ఎలా వెళతాయని స్థానికులే మండిపడుతున్నారు. కనీసం కార్లు, ఆటోలు వెళ్లకుండా కమాన్ ఏర్పాటుచేయడంతో కమాన్‌ను దాటేందుకు వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు.



కాలనీలో ఓ ఇంటి యజమాని ఏర్పాటుచేసుకొన్న కమాన్

చెత్త తరలించేందుకు ఇబ్బంది

ఈ కమాన్ల వల్ల ఇంటింటికి తిరిగి చెత్త సేకరించలేక ఇబ్బందులు పడుతున్నాం. కనీసం చెత్త ఆటో వెళ్లేందుకు కూడా వీలు లేకుండా కిందికి ఏర్పాటుచేయడంతో చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రోడ్లలో చెత్త సేకరించడం కష్టతరంగా మారుతోందని చెత్తసేకరించే ఆటోట్రాలీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమాన్లను భారీవాహనాలు రాకుండా నిర్మించాలే కానీ ఆటోలు వెళ్ళడానికి కూడా వీలు లేకుండా ఉండకూడదని స్థానికులు అంటున్నారు.

ఎత్తు పెంచాలి



ఇంటింటికి తిరిగి చెత్త సేకరించేందుకు కమాన్ల వల్ల ఇబ్బందిగా మారింది. సకాలంలో చెత్త సేకరించలేకపోతున్నాం. సరిపడా ఎత్తులేకపోవడంతో కనీసం చెత్త ఆటో కూడా వెళ్ళలేని దుస్థితి నెలకొంది. కనీసం చెత్త ఆటోలు వెళ్ళేందుకైనా కమాన్ల ఎత్తు పెంచాలి.

- ప్రభాకర్,
చెత్త తరలించే ఆటోడ్రైవర్

చింతల్‌లో ట్రాఫిక్ చింత

కుత్బుల్లాపూర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ ప్రధాన రహదారి నిత్యం ట్రాఫిక్ జామ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. జీడిమెట్ల, బాలానగర్ ప్రాంతాల్లో పారిశ్రామికవాడలు ఉండడంతో ఉపాధి పొందేందుకు ఎక్కువగా ఇక్కడికి వలస వస్తుంటారు. సమయానికి విధులకు వెళ్లేందుకు చింతల్, ఐడీపీఎల్, షాపూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తుంటారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగకపోవడంతో ఈ దారిలో వెళ్లే వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కారణంగా సమయానికి డ్యూటీకి వెళ్లకపోతున్నారు. అలాగే సాయంత్రం సమయానికి ఇళ్లకు చేరుకోలేకపోతున్నారు. సరైన సిగ్నళ్లు, అలాగే సరైన ప్రాంతంలో యూటర్న్‌లు లేక ఈ సమస్య తలెత్తుతోందని పలువురు తెలుపుతున్నారు.

ట్రాఫిక్ జామ్ అవుతున్న ప్రాంతాలు

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని రిడ్జ్ టవర్స్ యూటర్న్ వద్ద వాహనాలు ఉదయం, సాయంత్రం సమయంలో నిలిచిపోయి ట్రాఫిక్ జామ్‌కు కారణమవుతోంది. అదేవిధంగా చింతల్ శివనగర్ నుంచి చింతల్ బస్టాండ్, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం మూల మలుపులోనూ ఇదే పరిస్థితి. చింతల్ పాంటూష్ నుంచి లోపల గల కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రోడ్డు మీదుగా వెళ్లే వారి ఇబ్బందులు వర్ణనాతీతం. షాపూర్‌నగర్‌లోని రంగా థియేటర్, సాగర్ హోటల్, సబ్‌స్టేషన్, గాజులరామారం డివిజన్ పరిధిలోని రొడామేస్త్రీనగర్, గాజులరామారం గ్రామ చౌరస్తా, మహదేవపురం, ఎంఎన్‌రెడ్డినగర్ నుంచి సుచిత్ర వెళ్లే రోడ్డు, సుభాశ్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులోని వంతెన వద్ద ఈ సమస్య తీవ్రంగా ఉంది.



రిడ్జ్ టవర్స్ వద్ద భారీగా నిలిచిన వాహనాలు



ఐడీపీఎల్ నుంచి చింతల్ వెళ్లే రోడ్డులో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనాలు

విస్తరణ జరిగేలా చేస్తున్నాం..

ఈ విషయంపై జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌ను వివరణ కోరగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనాలు వెళ్లేందుకు కాస్త ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ట్రాఫిక్ జామ్‌ను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రధాన కూడళ్ల విస్తరణకు శ్రీకారం చుట్టామని అన్నారు. అలాగే ఉషోదయ టవర్స్, మహదేవపురం, బాలానగర్ డీసీపీ కార్యాలయం నుంచి జగద్గిరిగుట్ట వెళ్లే చౌరస్తా, సాగర్ హోటల్, రంగా థియేటర్ చౌరస్తాల్లో విస్తరణ పనులు ప్రారంభించామన్నారు. వీటిని త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.



- శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ, జీడిమెట్ల



యాప్‌ను పరిశీలిస్తున్న హౌజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్

ఇందిరమ్మ ఇళ్లు పేదలకు అందాలి

నిజాంపేట్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు పేద ప్రజలకు అందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హౌజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మధురానగర్‌లో అదనపు కలెక్టర్ రాధికాగుప్తతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో సిబ్బంది సర్వే చేస్తున్న దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఆయన పరిశీలించి, అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారుల వద్దకు నేరుగా వెళ్లి సిబ్బంది వస్తున్నారా? లేదా? అని తెలుసుకున్నారు. లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నిజాంపేట్ కమిషనర్ మహ్మద్ సాబేర్ అలీ, మేనేజర్ పవన్‌కుమార్, రెవెన్యూ ఆఫీసర్ రమేష్, హౌజింగ్ డీఈ బల్వంతరావు పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేయండి

షాపూర్‌నగర్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): గాజులరామారం, సూరారం డివిజన్లలో రోడ్లు గుంతలమయంగా మారడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లుతోంది. ఆదర్శనగర్, హెచ్‌ఏఎల్‌కాలనీ, మార్కండేయనగర్, సంజయ్‌గాంధీనగర్, రాజీవ్‌గాంధీనగర్‌లతో పాటు పలు కాలనీలు, బస్తీల్లో రోడ్లు గుంతలు పడి అస్తవ్యస్థంగా మారడంతో రాకపోకలు సాగించాలంటేనే వాహనదారులు, పాదచారులు భయాందోళన చెందుతున్నారు. అభివృద్ధి పేరుతో రోడ్లను తవ్వి పైపులైనులు వేసి, ప్యాచ్‌వర్కులు చేయకుండా వదిలేయడంతో గుంతలమయంగా మారాయి. కొన్ని బస్తీల్లోని రోడ్లు శిథిలావస్థకు చేరుకుని, గుంతలమయంగా మారడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. తవ్విన రోడ్లలో ప్యాచ్‌వర్క్ పనులు చేయాలని, గుంతలు పడిన రోడ్లలో కొత్తగా రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



హెచ్‌ఏఎల్ కాలనీలో గుంతలు పడిన రోడ్డు



ఆదర్శనగర్‌లో అస్తవ్యస్థంగా గుంతలు పడిన రోడ్డు

విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని సాయినగర్ చింతల్ ప్రధాన రహదారిలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. రిడ్జ్ టవర్ ఎదురుగా చింతల్ సబ్‌స్టేషన్ నుంచి ఐడీపీఎల్ వైపు భారీ విద్యుత్ లైన్ ఉంది. అయితే ఇటీవల ఓ వాహనం ఢీకొట్టడంతో ఇనుప స్తంభం వంగిపోయింది. కానీ విద్యుత్ అధికారులు స్తంభాన్ని మార్చకుండా వదిలేశారు. దీంతో అది ఎప్పుడు కూలుతుందో, ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు, ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



వంగిన విద్యుత్ స్తంభం



గర్భిణులతో మాట్లాడుతున్న వైద్యురాలు జ్యోతి

అంగన్‌వాడీలో సీమంతాలు, అక్షరాభ్యాసాలు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్ నందానగర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పల్లె వెలుగు డాక్టర్ జ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, కె.లలిత, జ్ఞానేశ్వరి, స్థానిక నాయకులు కార్తీక్, రవీందర్, బాలు, మహిళలు పాల్గొన్నారు.

సీబీఎఫ్‌సీ అడ్వైజర్‌గా దాసరి శ్యాంరావు

దుండిగల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజర్ ప్యానల్ మెంబర్‌గా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా దాసరి శ్యాంరావును హైదరాబాద్ రీజియన్‌లో సీబీఎఫ్‌సీ ప్రాంతీయ అధికారి శిఫాలికుమార్ ఎంపిక చేశారు. ఆయన నియమాకానికి అభినందనలు తెలుపుతూ పదవీ కాలం రెండు సంవత్సరాలు కానీ, తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగుతారని తెలిపారు.



శ్యాంరావు

రోడ్డుపైనే మురుగు

- వెదజల్లుతోన్న దుర్గంధం
- అవస్థల్లో ప్రజలు



మధుసూదన్‌రెడ్డినగర్‌లో తొలగించని వ్యర్థాలు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ లైన్లను శుభ్రం చేయాల్సి ఉంది. కానీ ఇటీవల సరైన నిర్వహణ లేక మురుగు లీకవుతోంది. ఈ విషయమై పలువురి ఫిర్యాదు మేరకు అధికారులు పైప్‌లైన్‌లోని మురుగును తొలగించి మ్యాన్‌హోల్స్ వద్దనే వదిలేసి చేతులు దులుపుకున్నారు. దీనివల్ల దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు వ్యాప్తిచెంది అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజలు తెలుపుతున్నారు.ప్రధానంగా మధుసూదన్‌రెడ్డినగర్, బాపునగర్, ఎన్టీఆర్‌నగర్‌లలో డ్రైనేజీల నుంచి తీసిన మురుగు, చెత్తను తొలగించకుండా వదిలేస్తున్నారు. సిబ్బం ది నిర్లక్ష్యానికి తోడు అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆయా కాలనీలకు చెందిన ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

తొలగిస్తాం..

కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా... సాధారణంగా డ్రైనేజీ పైప్‌లైన్‌లలో తొలగించిన మురుగు చెత్తను తక్షణమే లేదా తర్వాత రోజున తొలగించాల్సి ఉంది. సదరు కాలనీల్లో పర్యటించి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాము. నిర్లక్ష్యం వహిస్తే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు.



బాపునగర్ పోచమ్మ టెంపుల్ వద్ద నాలాలో తీసి తొలగించకుండా వదిలేసిన మురుగు

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్ హెచ్‌ఎండబ్ల్యూఎస్, జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానికులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సౌభాగ్యనగర్‌లో రూ.36 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆయన అన్నారు.

అనంతరం గిరినగర్‌లోని రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్

కూల్చివేతలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న రెండు నీటి సంపులు, జిమ్‌ను అక్రమంగా కూల్చివేశారని హెచ్‌ఎండీఏ కమిషనర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు హెచ్‌ఎండబ్ల్యూఎస్ కార్యాలయంలో మాజీ సర్పంచ్ జిమ్మి నాగమణి దేవేందర్, కౌన్సిలర్ శ్రీవిద్యా ప్రశాంత్‌గౌడ్‌లు పేపర్ క్లిపింగ్‌తో సహా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ హయాంలో 2017లో వాటర్ ట్యాంక్, రెండు సంపులను గ్రామంలో అందజేశామని, మున్సిపాటీ ఏర్పడిన తర్వాత కూడా ఆ నీటి ట్యాంకుల ద్వారా ప్రజలకు తాగునీరు అందించారని అన్నారు. పురపాలక సంఘం నిధుల ద్వారా రూ.10 లక్షలతో పిల్లల జిమ్‌ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కూల్చివేతలకు పాల్పడిన వారిపై మున్సిపల్, గ్రామ పంచాయితీల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై రెండు రోజుల్లో సీసీ కెమెరాల ఆధారంతో నివేదికలను తీసుకొని రావాలని మేడ్చల్ కలెక్టర్ పురపాలక సంఘం కమిషనర్ శ్రీహరిని ఆదేశించినట్లు తెలుస్తోంది.



హెచ్‌ఎండబ్ల్యూఎస్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

వారి పోరాటానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే కూనంనేని

కవాడిగూడ, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న సుమారు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులను వారివారి విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్‌మెన్, సబ్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేటర్‌లుగా కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజెన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్‌లో భాగంగా ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యుత్ కార్మికుల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారి సమస్యలను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే అసెంబ్లీ సమావేశాల తరువాత సీఎం రేవంత్‌కు లేఖ రాసి, ఆయనను కలిసి విన్నవించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. జేఏసీ ఛైర్మన్ కె ఈశ్వర్‌రావు, కన్వీనర్ ఎంఏ వజీర్‌లు మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇచ్చిన తరువాతనే జూనియర్ లైన్‌మెన్, సబ్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో విద్యుత్ సౌధను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జేఏసీ కో ఛైర్మన్ చింత ఎల్లయ్య, బి శంకర్, కో కన్వీనర్లు జి నాగరాజు, అరవింద్ కుమార్, ప్రసాద్, సదానందం, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ఇందిరాపార్కు వద్ద జరిగిన జేఏసీ ధర్నాలో పెద్దఎత్తున పాల్గొన్న విద్యుత్ ఆర్టిజెన్స్ కార్మికులు

చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

గాజులరామారం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వేప చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా జిన్రాన్‌పల్లి గ్రామానికి చెందిన రాములు కుమారుడు నగేష్ (24) కుటుంబ సభ్యులతో కలిసి జగద్గిరిగుట్టలో నివాసం ఉంటున్నాడు. అయితే ఇతని తండ్రి మరణించడంతో తల్లి చెల్లితో పాటు గుట్టలో నివాసం ఉంటూ బీటెక్ పూర్తి చేశాడు.

గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ నిర్మానుష్య ప్రాంతంలో నగేష్ చెట్టుకు ఉరి కనిపించడంతో పశువుల కాపర్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కిందికి దించి మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



స్కాలర్‌షిప్‌లను అందుకున్న విద్యార్థులు

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

దుండిగల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 14 మంది మెరిటోరియస్ విద్యార్థులకు సైబాగే ఖుష్బూ స్కాలర్‌షిప్‌లను సైబాగే హైదరాబాద్ కార్యాలయంలో బుధవారం విద్యార్థులకు ప్రదానం చేశారు. కళాశాలలో చదువుతూ ఆర్థికంగా వెనుకబడిన 14మంది విద్యార్థులకు ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఈ స్కాలర్‌షిప్ లభించిందని కళాశాల నిర్వాహకులు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యమని కళాశాల నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్లేస్ హెడ్స్ రవిచంద్రా, రాజశేఖర్‌రెడ్డి, అంజన, సరస్వతి ఉన్నారు.

మెడిటేషన్, స్ట్రెస్‌పై అవగాహన

దుండిగల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): బహదూర్‌పల్లిలోని కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మెడిటేషన్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై బుధవారం మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్ట్రెస్‌ను ఎలా తగ్గించుకోవాలి, పరీక్షల సమయంలో భయపడకుండా ఎలా ఉండాలనే విషయాలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షైమూన్ మాట్లాడుతూ భయపడి వెనుకడుగు వేయకుండా, ధైర్యంగా ముందుకు వెళ్లి విజయం సాధించాలన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దలు

పద్మశాలి సంఘానికి ఎన్నికలు నిర్వహించాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పద్మశాలి సంఘానికి ఎన్నికలను నిర్వహించాలని రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్లో ఆ సంఘం అధ్యక్షులు ఎ.శంకరయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. తెలంగాణ పద్మశాలి సంఘం స్ఫూర్తితో కుత్బుల్లాపూర్‌లో పద్మశాలి ఎన్నికలను నిర్వహించేవిధంగా కులసంఘం పెద్దలు పెద్ది మల్లేశం, పి.లక్ష్మీనర్సయ్య, కామి శ్రీనివాస్‌లతో పాటు పలువురు పెద్దలు హాజరై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీరాములు, పి.సత్యనారాయణ, ఎ.అమర్‌నాథ్, పి.భద్రి, కె.శ్రీకాంత్, ఎన్.వెంకటేష్, వి.జనార్ధన్, రాష్ట్ర, జిల్లా నాయకులు ఎం.మల్లేష్, బి. కోటేష్, సిద్ధిరాములు మరి కొంతమంది ఉన్నారు.

రాజ్‌భవన్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

దుండిగల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్‌భవన్‌కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. వీరంతా మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి సైతం జిల్లా శ్రీధర్ బాబు ముఖ్య మంత్రి సలహాదారుడు వేము నరేందర్‌రెడ్డిలతో కలిసి భూపతిరెడ్డి కూడా నిరసనలో పాల్గొన్నారు.



చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి



హరివర్ధన్‌రెడ్డితో కలిసి నిరసనలో పాల్గొన్న కొలన్ హన్మంత్‌రెడ్డి, నాయకులు